అగ్నిప్రమాదంతో ఎగిసిపడుతున్న మంటలు

టిఫిన్ సెంటర్‌లో గ్యాస్ లీకై.. పేలుడు

అగ్నికి ఆహుతైన 4 దుకాణాలు

దుండిగల్, జనవరి 24 : షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఫుడ్ కోర్టులోని ఓ టిఫిన్‌సెంటర్‌లో వంటగ్యాస్ లీకవ్వడంతో భారీ పేలుడు సంభవించింది. టిఫిన్ సెంటర్‌తో పాటుతో పక్కనే ఉన్న మరో మూడు దుకాణాలు దగ్ధమయ్యాయి. నిజాంపేట్-బాచుపలి ప్రధాన రహదారిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ ఫుడ్‌కోర్టులోని టిఫిన్‌సెంటర్‌లో శుక్రవారం ఉదయం వంట పనులను ప్రారంభిస్తూ స్టవ్‌ను వెలిగించగా అప్పటికే వంట గ్యాస్‌లీకవ్వడంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.వెంటనే పక్కనున్న మరో మూడు దుకాణాలకు మంటలు అంటుకుని వాటిలో సిలిండర్లు కూడా భారీ శబ్దంతో పేలిపోయి మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. అయితే..పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌కు మంటలు వ్యాపించకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

అసువులు బాసినా.. ఇంకొందరికి వెలుగు నిచ్చాడు

వంశీ

మల్కాజిగిరి, జనవరి 24: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరికొందరి జీవితాల్లో వెలుగు నింపారు. మల్కాజిగిరి వాణీనగర్‌కు చెందిన మనోజ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. మనోజ్ కుమారుడు వంశీ అమెజాన్ కంపెనీలో పని చేస్తుంటాడు. వంశీ, అతడి స్నేహితుడు గురువారం ఉదయం ద్విచక్రవాహనంపై కొమరవెల్లికి వెళ్లారు. దేవుడి దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా ఐనాపూర్‌కు చేరుకోగానే వీరి బైక్‌ను వెనుక నుంచి వచ్చిన డీసీఎం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వంశీ, అతడి స్నేహితుడికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని సిద్దిపేట వైద్యశాలకు తరలించగా.. వంశీ స్నేహితుడు మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. వంశీని మాత్రం మెరుగైన వైద్య సేవల కోసం గాంధీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వంశీ కూడా బ్రెయిన్ డెడ్‌కు లోనయ్యాడు. ఈ నేపథ్యంలో తండ్రి మనోజ్ కుమారుడి రెండు కండ్లు, కిడ్నీలను జీవన్‌దాన్ సంస్థకు దానం చేశారు.

శుక్రవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన సైబరాబాద్ పోలీస్ 7వ వార్షిక క్రీడలు, ఆటలు, డ్యూటీ మీట్ -2025 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ కోర్ట్‌లతో పాటు మహిళా పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిల్లల సంరక్షణ కేంద్రం(క్రెచ్)ను డీజీపి జితేందర్ ప్రారంభించారు. ఆ తరువాత స్త్రీ, పురుషుల 100మీటర్ల పరుగు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ క్రీడల్లో గెలుపొందిన విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డేవిస్, మాదాపూర్ డీసీపీ వినీత్, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, శంషాబాద్ డీసీపీ రాజేష్, క్రైమ్ డీసీపీ నర్సింహా, ఈఒడబ్ల్యూ డీసీపీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అసలుకు తీసిపోకుండా నకిలీ నోట్లు

అనుకున్న ఆదాయం రాకపోవడంతో నకిలీ నోట్ల తయారీ దందా

కోల్‌కతా, గుజరాత్, విజయవాడతో లింక్‌లు

రూ. 5 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): అసలునోట్లకు తీసిపోకుండా అచ్చుగుద్దినట్లుగా నకిలీ నోట్లు తయారు చేస్తున్న ఓ వ్యక్తిని రాచకొండ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ. 5 లక్షల విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నెరెడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సుధీర్‌బాబు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గ్రామానికి చెందిన కర్ల నవీన్‌కుమార్ సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లమా పూర్తి చేశాడు. ఆ తరువాత మల్టీమీడియాలో డిప్లమా చేసి గ్రాఫిక్ డిజైన్, వెబ్ డిజైన్, డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగాలు చేశాడు, వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో 2025 ఆగస్టు వరకు ఉబర్, ర్యాపిడోలో డ్రైవర్‌గా కూడా పనిచేశాడు. అనుకున్న ఆదాయం రాకపోవడంతో అక్రమ దందాలతోనే ఈజీ మనీ సంపాదించ వచ్చని ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా నకిలీ కరెన్సీని తయారు చేసే విధానంపై ఆన్‌లైన్‌లో శోధన చేశాడు. తనకుకున్న మల్టీమీడియా పరిజ్ఞానంతో నకిలీ కరెన్సీని తయారు చేసుకోవాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఇంటర్‌నెట్‌తో పాటు ఇండియామార్ట్.కామ్‌లో 45 జీఎస్‌ఎం పేపర్ కోసం వెతుకుతుండగా కోల్‌కతాకు చెందిన ఒక వ్యాపారి నవీన్‌ను సంప్రదించాడు. అలి బాబా.కామ్‌లో పేపర్ కోసం వెతకొద్దని, కావాలంటే నేను చేతితో తయారు చేసిన పేపరును పంపిస్తానంటూ ఆ పేపర్‌ను పంపించాడు. ఆ పేపర్‌తో మొదట రూ. 500 నోట్ నకిలీది తయారు చేసి కర్నూల్‌లో ఉండే తన స్నేహితుడికి పంపించాడు. అయితే అది అసలునోటు కాదని గుర్తుపట్టేలా ఉంది. దీంతో మరింత నాణ్యత, కచ్చితత్వం కోసం నోటు మధ్యలో ఉండే దారం కోసం ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో కోల్‌కతాలకు చెందిన వ్యక్తే ఆర్‌బీఐకి చెందిన దారం ఫైల్ అంటూ ఒక పార్సిల్‌ను నవీన్‌కు పంపించాడు. దానిని ఉపయోగించి తయారు చేసిన నకిలీ కరెన్సీ నోటు అచ్చం అసలు నోటులాగా ఉంది. దీంతో నకిలీ నోట్లు తయారు చేసి కొరియర్‌లో కోల్‌కతా, గుజరాత్, విజయవాడకు పంపిస్తున్నాడు. ఇండియన్ కరెన్సీతో పాటు యూఎస్ డాలర్లు వాటర్ షీటమ్‌మార్క్ షీట్స్ కూడా తయారు చేస్తున్నాడు. అప్పటికే చిన్న ప్రింటర్‌ను ఉపయోగిస్తూ తక్కువ మొత్తంలో ప్రింట్ చేస్తున్నాడు. ఇంతలో కోల్‌కతా నుంచి గుజారాత్ నుంచి రూ. 25 లక్షల షీట్స్ కావాలని ఒకో షీట్‌కు రూ. 50 ఇస్తానంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. సదరు వ్యక్తి వచ్చి నవీన్‌ను కలిసి నకిలీ నోట్లు తయారు చేస్తున్న అడ్డాను చూశాడు. నకిలీ నోట్లు తయారు చేసే అడ్డా సరిగ్గా లేదని, క్వాలిటీతో కూడి పెద్ద ప్రింటర్‌ను నవీన్‌కు సమకూర్చాడు.దీంతో తన అడ్డాను మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లికి మార్చాడు. దీంతో రూ. 5 లక్షల విలువైన నకిలీ 500 నోట్లు ప్రింట్ చేశాడు. ప్రింట్ చేసిన నకిలీ డబ్బును తుక్కుగూడలో ఆ నకిలీ నోట్ ఏజెంట్‌కు అందించేందుకు రావడంతో విశ్వసనీయ సమాచారంతో మహేశ్వరం ఎస్‌ఓటీ, పహాడీషరీఫ్ పోలీసులు నవీన్‌ను పట్టుకొని అతని వద్ద నుంచి రూ. 5 లక్షల విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు దివిటిపల్లిలోని కిరాయి ఇంట్లోని అడ్డాలో తనిఖీ చేయగా భారీగా నకిలీ నోట్ల తయారీకి కావాల్సిన వస్తువులు లభించాయి. కాగా రూ. లక్ష నకిలీ నోట్లు ఇస్తే రూ. 10 వేలు అసలు నోట్లు ఇచ్చే విధంగా ఒప్పందాలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసు తదుపరి విచారణలో మిగతా నెట్‌వర్క్ బయటపడుతుందని సీపీ తెలిపారు.

కత్తితో.. తల్లిపై దాడి

నేరేడ్‌మెట్, జనవరి 24 : తల్లిపై కన్న కొడుకే దాడిచేసి హత్యా ప్రయత్నం చేసిన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. నేరెడ్‌మెట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వినాయకనగర్ మసీదు లైన్‌లో నివాసం ఉంటున్న బైకన్ మల్లమ్మ (64)కు సురేశ్ యాదవ్ (44), సుధాకర్ యాదవ్‌లు కుమారులు అయితే పెద్ద కుమారుడు సురేశ్ యాదవ్ ప్రతిరోజు తల్లితో గొడవ పడేవాడు. శుక్రవారం మధ్యాహ్నం కత్తితో ముఖంపై, వీపుపై విచక్షణా రహితంగా దాడిచేశాడు.

దీంతో మల్లమ్మకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం వెంటనే ఈసీఐఎల్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సురేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అదుపుతప్పి పడిపోయిన కంటెయినర్

అదుపు తప్పిన భారీ కంటెయినర్

ఖైరతాబాద్, జనవరి 24: లక్డీకాపూల్ మెట్రో స్టేషన్ వద్ద ఓ భారీ కంటెయినర్ అదుపుతప్పి పడిపోయింది. సైఫాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సీఐ రాఘవేంద్ర వివరాల ప్రకారం.. మూసాపేట నుంచి కాటేదాన్‌కు ఓ భారీ కంటెయినర్ పేపర్ లోడ్‌తో బయలుదేరింది. ఉదయం లక్డీకాపూల్ మెట్రో స్టేషన్ వద్దకు చేరుకోగా అదుపు తప్పి డివైడర్‌పై పడిపోయింది. ఆ సమయంలో ట్రాఫిక్ తక్కువగా ఉండడంతో స్వల్ప అంతరాయం కలిగింది. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించి భారీ లోడ్‌తో ఉన్న వాహనాన్ని మూడు క్రేన్ల సాయంతో తొలగించారు. వాహనం ఎడమ వైపు పడిపోవడంతో అందులోని డ్రైవర్ మంగలేశ్ యాదవ్, క్లీనర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

రైల్లో సీట్ల కింద గంజాయి బ్యాగులు

ఒడిశా నుంచి సూరత్‌కు సరఫరా

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 8 కిలోల గంజాయి పట్టివేత

మారేడ్‌పల్లి, జనవరి 24: ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒడిశాకు చెందిన కొందరు కూలీలు సూరత్‌కు గంజాయి సరఫరా చేస్తూ రైల్లో పట్టుబడ్డారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ ఎస్ఎన్. జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ లు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన చెందిన రవీంద్ర డాకువా, అదే ప్రాంతానికి చెందిన మిధున్ సేథీ (33) సూరత్ లో ఓ కంపెనీలో లేబర్‌గా పని చేస్తున్నాడు. అదే రాష్ట్రానికి చెందిన పాండవ్ నాయ క్ (60) తన స్వగ్రామంలోనే కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ముగ్గురు ఒకే గ్రామానికి చెందిన వారు. రవీంద్ర డాకువా గత కొంత కాలం నుంచి రైళ్లలో అక్రమంగా గంజాయి సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటివల సూరత్ నుంచి మిధున్ సేథీ తన భార్య ప్రసవం కోసం స్వగ్రామానికి వచ్చాడు. కూలీ పనులతో సరైన ఆదాయం లేకపోవడంతో పాండవ్‌నాయక్.. మిధున్ సేథీ ఇచ్చిన సలహా మేరకు గంజాయి సరఫరాకు ఒప్పుకున్నాడు. రవీంద్ర డాకువా చెప్పినట్లు.. వారిద్దరూ బరంపురం వెళ్లి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో టికెట్లు బుక్ చేసుకొన్నారు. జనరల్ కోచ్‌లో సీట్ల కింద గంజాయి బ్యాగులను పెట్టారు. ఈ నెల 23న రైలు సికింద్రాబాద్ చేరుకోగానే...అనుమానాస్పదంగా ఉన్న నిందితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా వారు తమ నేరాన్ని అంగీకరించారు. ఈ మేరకు పోలీసులు 8 కిలోల గంజాయిని, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ మజీద్, ఆర్పీఎఫ్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి , సిబ్బంది హరిలాల్, భవానీ శంకర్, కరుణ మూర్తి, గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

కారు ఎత్తుకెళ్లి.. చైన్‌స్నాచింగ్ చేసి

బంజారాహిల్స్, జనవరి 24: చైన్‌స్నాచర్లు బరితెగించారు. కొత్త ఎత్తుగడ వేసి ఓ కారును దొంగిలించి అదే కారులో బయలుదేరి ఓ మహిళ మెడలో నుంచి గొలుసును లాక్కెళ్లారు. బంజారాహిల్స్, ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకొని నిందుతుడి కోసం గాలింపు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లో నివాసముంటున్న అఫ్రోజ్‌కు ఓమ్ని కారు ఉంది. దాన్ని స్కూల్ పిల్లలను తీసుకువెళ్లేందుకు వినియోగిస్తుంటాడు.

గురువారం సాయంత్రం కారును మరమ్మతుల కోసం అఫ్రోజ్.. కమాన్ సమీపంలోని ఓ మెకానిక్‌కు ఇచ్చాడు. అర్ధరాత్రి 1 గంట దాకా కారును మరమ్మతు చేసిన మెకానిక్.. కమాన్‌లో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి నివాసం సమీపంలో రోడ్డుపక్కన పార్క్ చేసి తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. శుక్రవారం 7గంటల ప్రాంతంలో అక్కడకు వచ్చిన అఫ్రోజ్‌కు కారు కనిపించలేదు. దీంతో అన్ని ప్రాంతాల్లో గాలించినా లాభం లేకపోవడంతో ఉదయం 8.15 ప్రాంతంలో బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన బంజారాహిల్స్ డీఐ బషీర్ అహ్మద్ తన సిబ్బందితో కలిసి సీసీ పుటేజీలు పరిశీలించారు. బంజారాహిల్స్ రోడ్ నెం 12 నుంచి తాజ్ కృష్ణా మీదుగా కారు వెళ్లినట్లు సీసీ పుటేజీలో తేలడంతో ఖైరతాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా ఉదయం 8.15 ప్రాంతంలో ఖైరతాబాద్ పీఎస్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీలో ఓమ్ని కారులో వచ్చిన ఓ వ్యక్తి కార్మికనగర్‌కు చెందిన నర్సమ్మ(45) అనే మహిళ మెడలోంచి రెండున్నర తులాల గొలుసు లాక్కెళ్లినట్లు అక్కడి పోలీసులు తెలిపారు. దీంతో రెండు పోలీస్ స్టేషన్‌లకు చెందిన క్లైం పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిన నిందితుల కోసం గాలింపు చేపట్టారు. సమీప ప్రాంతాల్లో సీసీ పుటేజీలను జల్లెడ పట్టారు. కాగా ఖైరతాబాద్ షాదాన్ కాలేజ్ సమీపంలో ఓమ్ని కారును వదిలిపెట్టిన నిందితుడు పారిపోయినట్లు తేలింది. నిందితుడి కోసం బంజారాహిల్స్. ఖైరతాబాద్ పోలీసులు గాలింపు చేస్తున్నారు.

కేటీఆర్ సహా బిఆర్ఎస్ నేతలపై కేసు కొట్టివేత

హైదరాబాద్, జనవరి24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ వద్ద అనుమతి లేకుండా విలేకరుల సమావేశం నిర్వహించారంటూ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కె.తారక రామారావు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తదితరులపై చార్మినార్ పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసును శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. గత ఏడాది మే 30న చార్మినార్ పరిసరాల్లో 4 ప్రాంతాల్లో అనుమతి లేకుండా మీడియా సమావేశం నిర్వహించడంపై పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని ఆ కేసు నిందితుడు, బిఆర్ఎస్ నేత మహమ్మద్ సలాహుద్దీన్, మిర్ ఇనాయత్ అలి బక్రి, కె తారకరామారావు, మాగంటి గోపినాథ్, గడ్డం ఆశిష్ కుమార్, పి. శ్రీకాంత్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె. లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది టీవీ రమణారావు వాదనలు వినిపిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లోగోలో చార్మినార్, కాకతీయ కళా తోరణం తొలగించాలనే అంశాలపై విలేకరుల సమావేశం నిర్వహించారని కేసు నమోదు చేశారన్నారు. అధికారులు జారీ చేసిన ఎలాంటి ఉత్తర్వులను ఉల్లంఘించలేదని చెప్పారు. కేసు నమోదు అన్యాయమన్నారు. సాక్షులు కూడా కేవలం పోలీసు అధికారులు మాత్రమేనని చెప్పారు. స్వతంత్ర సాక్షి ఒక్కరూ లేరన్నారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు, పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

కేపీహెచ్ బీ వేలం స్థలాల్ని ఖరారు చేయొద్దు

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, జనవరి24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు పశ్చిమ డివిజన్ లో ఇళ్ల స్థలాల వేలాన్ని ఖరారు చేయరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేపీహెచ్ బీ ఫేజ్ 15 కాలనీవాసుల తరపున శ్రీ వెంకట రమణ కాలనీ వెల్ ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతలపాటి వెంకటరాజు దాఖలు చేసిన పిటిషన్ ను శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. తొలుత ఉదయం పిటిషన్ ను విచారణ చేపట్టినప్పుడు ఇండ్ల స్థలాల వేలం ప్రక్రియను నిలిపివేయాలని మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు. విచారణ మధ్యాహ్నం తిరిగి జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ టి.సుదర్శన్ రెడ్డి కల్పించుకుని మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి నిరాకరించారు. దీంతో వేలం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయని ఏజీ చెప్పడంతో ఆ ఉత్తర్వులను న్యాయమూర్తి సవరించారు. కేపీహెచ్ బీలో ఖాళీ స్థలాలను వేలంపాట నిర్వహించవచ్చునని, అయితే, వేలం విక్రయాలను హౌసింగ్ బోర్డు ఖరారు చేయడానికి వీల్లేదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వేలం ప్రక్రియను కొనసాగించేందుకు అనుమతించాలని, అయితే, వేలాన్ని ఖరారు చేయరాదని ప్రభుత్వానికి ఆదేశాలను జారీ చేశారు. తదుపరి విచారణ జరిగే ఈ నెల 30వ తేదీ నాటికి కేపీహెచ్ బీ మాస్టర్ ప్లాన్ ను సమర్పించాలని ఆదేశించారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కేపీహెచ్ బీ లేఅవుట్ ప్రకారం 54.29 ఎకరాలు ఉందని, చట్ట నిబంధనల ప్రకారం పది శాతం భూమిని గ్రీనరీకి వదిలేయాలి కదానీ న్యాయమూర్తి ప్రశ్నించారు. గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాల్ని వేలం వేస్తున్నారాని కూడా ప్రశ్నించారు. ఆసియాలోనే అతిపెద్ద లేఅవుట్ అని, చాలా పాత లేఅవుట్ అని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరుపుతామని, కేపీహెచ్ బీ మాస్టర్ ప్లాన్ ను సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. వేలంపాట మేరకు స్థలాల కేటాయింపులు చేయరాదని షరతు విధించింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ హౌసింగ్ బోర్డు ముఖ్య కార్యదర్శి, పట్టణ,పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ బోర్డు పశ్చిమ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జీహెచ్ ఎంసీ కమిషనర్లను ప్రతివాదులుగా పేర్కొన్నారు. తదుపరి విచారణ గురువారానికి వాయిదా పడింది.

నగరంలో కిడ్నాప్.. ఖమ్మంలో హత్య

బొల్లు రమేష్ (ఫైల్)

సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): నగరంలోని కార్ఖాన పీఎస్ పరిధిలో ఈ నెల 18న అదృశ్యమైన విద్యావేత్త బొల్లు రమేష్ దారుణ హత్యకు గురయ్యాడు. అయితే బండ్ల గూడకు చెందిన వ్యాపారవేత్త అమ్మద్ ఖాద్రీతో విబేధాలున్నట్లు రమేష్ భార్య కార్ఖాన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు ఖాద్రీని అదుపులోకి తీసుకుని విచారించగా ఖమ్మంలోని పాల్వంచలో బొల్లు రమేశ్‌ను హత్యచేసినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు ఖాద్రీపై కిడ్నాప్, హత్య కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌కు గురై.. వ్యక్తి మృతి

కొండయ్య(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 24 : ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మైలార్‌దేవ్‌పల్లిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లాకు చెందిన కొండయ్య(36) భార్య, పిల్లలతో కలిసి న్యూ మారుతీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 23న లక్ష్మీగూడలోని వరుణ్ స్టీల్స్ షాప్‌లో స్టీల్ దింపేందుకు పర్వతాలుతో కలిసి పనికి వెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో కొండయ్య.. స్టీల్‌ను దింపుతుండగా కరెంట్ షాకు తగిలి కొండయ్య అక్కడికక్కడే పడిపోయాడు. వెంటనే స్థానికులు ఆయనను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా వరుణ్ స్టీల్స్ షాప్ యజమాని నిర్లక్ష్యం కారణంగా కొండయ్య మరణించాడని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు పోలీసులు కలగజేసుకొని న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి..

కొండాపూర్ : పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ వ్యక్తి రాయదుర్గంలో యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాధిత యువతి (22), బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి రాయదుర్గం పరిధిలోని బీఎన్ఆర్ హిల్స్‌లో ఓ ఇంట్లో కేర్ టేకర్‌గా పని చేస్తుంది. ఇదే ప్రాంతంలో నివాసం ఉంటూ మేస్త్రీ పని చేసుకునే వీరబాబు (24)తో యువతికి 3 నెలల క్రితం పరిచయం ఏర్పడింది. ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించిన వీరబాబు కొన్ని రోజుల క్రితం కృష్ణానగర్‌లోని ఓ ఓయో హోటల్‌కు తీసుకెళ్లి యువతి మీద లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి వీరబాబును కోరగా ముఖం చాటేశాడు. దీంతో బాధిత యువతి శుక్రవారం రాయదుర్గం పోలీసులను ఆశ్రయించింది. యువతి ఫిర్యాదు మేరకు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు సంబంధిత పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివమగ్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, బీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

BUSINESS OFFER

★ Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★ సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★ సాగర్ హైవే ఫేసింగ్ HMDA ప్లైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★ JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

★ RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★ చౌటుప్పల్ దగ్గర హైవే వెంచర్ ప్లాట్లు HMDA, RERA అప్రూవ్డ్ గజం (21,999/-) ఆఫర్ రేటు 17,999/- కొద్దిరోజులు మాత్రమే. బ్యాంక్ లోన్. Ph: 9396882299. NT-329051

HMDA PLOTS

★ HMDA, RERA అప్రూవ్ ORR Exit No. 10 బండరావిరా